BCC&I
THE BENGAL CHAMBER

# SMARTAGRI SUMMIT CUM EXHIBITION 2022
09.12.2022

MEDIA DOSSIER

PRINT MEDIA: The Pioneer; Mana Telangana; Namste Telangana; Andhra Prabha; Janam Sakshi, Eenadu; Prajapaksham; Prabhata Vaarta

DIGITAL MEDIA: UNI; The Hindu; The Hans India

TELEVISION: DD NEWS Telangana; ETV

| | |
|---|---|
| Publication: The Pioneer | Date: 12.10.2022 |
| Edition: Hyderabad | Page: 03 |


# TS sets record in paddy production: Minister

PNS ■ HYDERABAD

The Bengal Chamber of Commerce and Industry (BCC&I) organised its first edition of Smart Agri Summit-cum-Exhibition 2022 here on Friday. Minister of Agriculture, Co-operation and Marketing, Singireddy Niranjan Reddy announced the increase in production of paddy in Telangana by 68 lakh acres of land, surpassing major contributors like Punjab in the country.



The Minister said, "The vision of Telangana government and Chief Minister K Chandra sekhar Rao paved the way into making Telangana the biggest agrarian state in the country. The facilities required for this sector are given top priority. We have completed investments with Rythu Bandhu, Rythu Bhima Assurance, loan waiver of Rs 20 crore for farmers, irrigation facilities, and 24 hours of free electricity." He said 2,10,00000 acres have been used for agricultural cultivation in Telangana this year. "Accelerating the agriculture sector has always been the government's motive," he added.

Niranjan Reddy said, "The Kaleshwaram project for lift irrigation has been completed in three years and set a world record. The Telangana government will work to increase the irrigation potential of the land, which is already at 40 lakh acres to 75-80 lakh acres. The increase in agricultural land value changed the status of farmers after KCR became the Chief Minister." CEO of National Rainfed Area Authority (NRAA) Ashok Dalwai, said, "Harmonising the economy and ecology is the best way to maximise the profits of agriculture." Subir Chakraborty, President, BCC&I, said, "Farmers are citizens of India who take maximum risk to ensure food security for the country. For the Government of Telangana, they are the biggest assets.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

| Publication: Mana Telangana | Date: 12.10.2022 |
| --- | --- |
| Edition: Hyderabad | Page: 00 |


వాతావరణ మార్పులకు తగ్గట్టుగా

# సుస్థిర వ్యవసాయం

● మంత్రి నిరంజన్ రెడ్డి



**మనతెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో వాతావరణ మార్పులకు తగ్గట్టుగా సుస్థిర వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. అధునాతన సాంకేతికను ఉపయోగించు కూంటూ ఈ దిశగా ముందుకు సాగాలన్నారు.శుక్రవారం హైదరాబాద్ హోటల్ షెరటాన్ లో 'సాంకేతికతతో కూడిన సుస్థిర వ్యవసాయం'పై బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన స్మార్ట్ అగ్రి సమ్మిట్ 2022లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడే నాటికి కరువు పరిస్థితులు, సాగు, తాగునీటికి ఇబ్బందులు, కరంటు లేక రైతుల వలసలు వుండేవన్నారు.ఆ నాడు వ్యవసాయాన్ని ఉపాధిగా చూడలేని పరిస్థితులన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆవిర్భవించిన తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందదనే ఈ రంగంపై దృష్టిసారించారని తెలిపారు.వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఈ రంగానికి అవసరమైన సదుపాయాల కల్పనపై దృష్టిసారించారన్నారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు పటిష్ఠ పరిచి నీటితో నింపడంతో భూగర్భజలాలు పెరిగాయని తెలిపారు.ప్రపంచంలోనే ఒక అద్భుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం అని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. రైతుబంధుతో పెట్టుబడి, రైతుబీమాతో భరోసా, రుణ మాఫీ, సాగునీటి సదుపాయం, ఉచితంగా 24 గంటల కరంటు, అందుబాటులో విత్తనాలు, ఎరువులు ఉంచడం జరిగిందని వివరించారు. వ్యవసాయం పురోగతి చెంది 2 కోట్ల 10 లక్షల ఎకరాలు సాగులోకి రాగా, ఈ ఏడాది వానాకాలంలో వరి సాగు 68 లక్షల ఎకరాలకు చేరుకోవడం ఆల్ టైమ్ రికార్డ్ సాధించి దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని వెల్లడించారు.మారిన వ్యవసాయ పరిస్థితులను గమనిస్తే 2001 లో ఎకరా భూమి రూ.15 వేల నుండి రూ.30 వేలు ఉండేదని, తెలంగాణ ఆవిర్భావ సమయంలో రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలు ఉండేదని, గత ఎనిమిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యం మూలంగా తెలంగాణ ఏ మూలకు వెళ్లినా ఎకరా ధర రూ.20 లక్షలకు తక్కువ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సుబీర్ చక్రవర్తి, జాతీయ వర్షాధార ప్రాంతాల అభివృద్ధి అథారిటీ, కమీషన్ ఆఫ్ డబులింగ్ ఫార్మర్స్ ఇన్ కం చైర్మన్ అశోక్ దల్వాయి ఐఏఎస్, ఐటీసీ లిమిటెడ్ , సచిన్ శర్మ, రామ్ కౌండిన్య (డీజీ ఫెడరేషన్ ఆల్ ఇండియా సీడ్ ఇండస్ట్రీ) పి.చంద్రశేఖర (డీజీ, మేనేజ్) సుశీల చింతల (సీజీఎం, నాబార్డ్), టి.నారాయణ రెడ్డి (అప్కా ప్రెసిడెంట్), జయంత చక్రవర్తి (బీసీసీ) తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

| Publication: Namasthe Telangana | Date: 12.10.2022 | |
|---|---|---|
| Edition: Hyderabad | Page: 00 | |


# సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ

## మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ ముందుకెళుతోందని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికతతో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుంటే తెలంగాణ అభివృద్ధి చెంది ఉండేది కాదని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన అగ్రి సమ్మిట్‌లో మాట్లాడుతూ వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సదుపాయల కల్పనపై దృష్టి సారించారన్నారు. రుణ మాఫీ, రైతు బంధు, రైతు బీమా, ఉచితంగా 24 గంటల కరెంటు, సాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. 2.10 కోట్ల ఎకరాలకు సాగు చేరిందని, ఈ వానాకాలంలో వరి 68 లక్షల ఎకరాలకు చేరుకోవడం రికార్డ్ అని పేర్కొన్నారు. గతంలో ఎకరా భూమి 30 వేల రూపాయల వరకూ ఉండేదని, ఇప్పుడు 20 లక్షల రూపాయలకు తక్కువ లేదన్నారు.

| Publication: Andhra Prabha | Date: 12.10.2022 |
|---|---|
| Edition: Hyderabad | Page: 00 |

# సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ

## రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):**వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హోటల్ షెరటాన్‌లో శుక్రవారం నిర్వహించిన స్మార్ట్ అగ్రి సమ్మిట్- 2022కు మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'సాంకేతికత తో కూడిన సుస్థిర వ్యవసాయం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సాగునీటి వసతి కల్పిస్తూ, సకాలంలో ఎరువులు సరఫరా చేయడమే కాకుండా పెట్టుబడి సాయం, రైతు బీమాతో ప్రభుత్వం అన్నదాతలకు భరోసా కలిస్తున్నదని మంత్రి తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న విధానాల వల్లే రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తులు నమోదవుతున్నాయని, వ్యవసాయ సుస్థిరత సాధించే దిశగా బలమైన అడుగులు వేస్తున్నామని ఆయన వివరించారు.తెలంగాణ ఏర్పడే నాటికి వ్యవసాయాన్ని ఉపాధిగా చూడలేని దుస్థితి నెలకొందని, రైతుల వలసలు నిత్యం ఉండేవని మంత్రి గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతున్నదని నిరంజన్ రెడ్డి తెలిపారు. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అవసరమైన సదుపాయాల కల్పనపై కేసీఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించారని మంత్రి వివరించారు. మిషన్

మిగతా 2లో..

| Publication: Janam Sakshi | Date: 12.10.2022 |
|---|---|
| Edition: Hyderabad | Page: 00 |

# కేసీఆర్ దార్శనికతతోనే సాగు అభివృద్ధి

- రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తులు
- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి



అగ్రి సమ్మిట్‌లో ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో వ్యవసాయం దీనస్థితిలో ఉండేదని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ దార్శనికతతో వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతున్నదని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ అనుకూల విధానాల వల్లే రాష్ట్రంలో రికార్డుస్థాయిలో పంట ఉత్పత్తులు నమోదవుతున్నాయని, వ్యవసాయ సుస్థిరత సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. బెంగాల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'స్మార్ట్ అగ్రి సమ్మిట్- 2022'కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి 'సాంకేతికతతో కూడిన సుస్థిర వ్యవసాయం' అన్న అంశంపై ప్రసంగించారు. రాష్ట్ర సర్కారు వ్యవసాయానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నదని, ఒకవైపు సాగు నీటి వసతులు కల్పిస్తూ, సకాలంలో ఎరువులు, మందులు సరఫరా చేస్తున్నదని చెప్పారు. రైతుబంధు, రైతుబీమాతో భరోసా కలిస్తున్నామని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను పటిష్టపరచడంతో భూగర్భ జలాలు పెరిగాయని వెల్లడించారు. రుణ మాఫీ, సాగుకు ఉచిత కరెంటు, అందుబాటులో విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా రాష్ట్రంలో 2 కోట్ల 10 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని, వానకాలంలో 68 లక్షల వరి సాగైందని వివరించారు. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి జాతి సంపద పెంపునకు దోహదపడుతున్నా కేంద్ర సహకారం లేకపోవడం దురదృష్టకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సుబీర్ చక్రవర్తి, జాతీయ వర్షాధార ప్రాంతాల అభివృద్ధి అథారిటీ చైర్మన్ అశోక్ దల్వాయి, సచిన్‌శర్మ, రామ్ కౌండిన్య, చంద్రశేఖర్, నాబార్డు సీజీఎం సుశీల చింతల, అప్మా ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి, జయంత చక్రవర్తి పాల్గొన్నారు.

ఈనాడు

| Publication: Eenadu | Date: 12.10.2022 |
| --- | --- |
| Edition: Hyderabad | Page: 00 |


# సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ

- రాష్ట్రంలో అనువైన పరిస్థితులు
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయంలో పురోగమిస్తున్న తెలంగాణ
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** తెలంగాణ... ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత సుస్థిర వ్యవసాయం దిశగా సాగుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ వాతావరణ పరిస్థితులతోపాటు రోడ్డు, వాయి మార్గాలు కూడా సుస్థిర వ్యవసాయానికి సానుకూల పరిస్థితులను కల్పిస్తున్నాయని చెప్పారు. నగరంలోని ఓ హోటల్‌లో " సాంకేతికతతో కూడిన సుస్థిర వ్యవసాయం" పై బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన అగ్రిసమ్మిట్-2022లో ఆయన పాల్గొన్నారు. నాటికి కరువు పరిస్థితులు, సాగు, తాగునీటికి ఇబ్బందులతోపాటు కరెంటు లేక రైతుల వలసలు కొనసాగేవని గుర్తు చేశారు. వ్యవసాయాన్ని ఉపాధిగా చూడలేని పరిస్థితులు నాడు ఉండేవన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రం పురోగమిస్తోందని ప్రకటించారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు పటిష్టమయ్యాయన్నారు. ప్రపంచంలోనే అద్భుత కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడంతో రైతులకు సాగునీరు పుష్కలంగా లభిస్తోందన్నారు. రైతుబంధుతో పెట్టుబడి, రైతు భీమాతో భరోసా, రుణమాఫీ, సాగునీటి సదుపాయం, ఉచితంగా 24 గంటల కరెంటు, అందుబాటులో విత్తనాలు, ఎరువులు లభిస్తున్నాయన్నారు. ఈ చర్యల ఫలితంగా రాష్ట్రంలో వ్యవసాయం పురోగతి చెంది 2కోట్ల 10లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. ఈ ఏడాది వానాకాలంలో 68లక్షల ఎకరాల్లో వరిసాగయిందని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యతతో భూముల ధరలు రూ.30వేలకు ఎకరా నుంచి రూ. 20లక్షలకు పైగా చేరిందని గుర్తు చేశారు. పంట సాగు నుంచి కోత వరకు, కోత నుంచి మార్కెటింగ్ వరకు ప్రభుత్వం అన్ని పరిష్కారాలు చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతలు సబీర్ చక్రవర్తి, అశోక్ దల్వాయి తదితరులు పాల్గొన్నారు.

PRAJAPAKSHAM
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

| Publication: Praja Paksham | Date: 12.10.2022 |
| --- | --- |
| Edition: Hyderabad | Page: 00 |

# సాగుకు ప్రాధాన్యంతో పెరిగిన భూముల ధర

- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: గత ఎనిమిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యం వల్ల తెలంగాణలో భూముల ధర భారీగా పెరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఎకరా భూమి ధర రూ.20 లక్షలకుపైగానే ఉందన్నారు. 'సాంకేతికతతో కూడిన సుస్థిర వ్యవసాయం' అనే అంశంపై బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్మార్ట్ అగ్రి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి జాతి సంపద పెంపునకు దోహద పడుతున్నా కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. అయినప్పటికీ భవిష్యత్ అంతా తెలంగాణదే అని మంత్రి తెలిపారు. ఈ ఏడాది వానాకాలంలో వరి సాగు 68 లక్షల ఎకరాలకు చేరుకోవడంతో తెలంగాణ ఆల్‌టైమ్ రికార్డ్ సాధించి దేశానికి అన్నపూర్ణగా నిలిచిందన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

| Publication: Prabhata Vaartha | Date: 12.10.2022 |
| --- | --- |
| Edition: Hyderabad | Page: 00 |

# సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ

## మంత్రి నిరంజన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ రాష్ట్రం వెళ్తోందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసా యరంగానికి ప్రాధాన్యతనిస్తూ జాతి సంపద పెంపునకు దోహదపడుతున్నప్పటికీ కేంద్రం సహకారం లేకపోవడం దురదృష్టకరమన్నారు. హైదరాబాద్ హోటల్ షెరటాన్‌లో 'సాంకేతికతతో కూడిన సుస్థిర వ్యవసాయం'పై బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన 'స్మార్ట్ అగ్రి సమ్మిట్ 2022'లో మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు, బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సుబీర్ చక్రవర్తి, జాతీయ వర్షాధార ప్రాంతాల అభివృద్ధి అథారిటీ, కమిషన్ ఆఫ్ డబులింగ్ ఫార్మర్స్ ఇన్‌కమ్ చైర్మన్ అశోక్ దల్వాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతతో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందదనే ఉద్దేశంతోనే ఈ రంగంపై దృష్టిసారించారన్నారు. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయ రంగానికి అవసరమైన సదుపాయాల కల్పనపై దృష్టిసారించారని చెప్పారు. ప్రపంచంలోనే ఒక అద్భుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం అని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. రైతు బంధుతో పెట్టుబడి, రైతుభీమాతో భరోసా, రుణ మాఫీ, సాగునీటి సదుపాయం, ఉచితంగా 24 గంటల కరెంటు, అందుబాటులో విత్తనాలు , ఎరువులు ఉండడం ద్వారా వ్యవసాయం పురోగతి చెంది 2 కోట్ల 10 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చిందని వివరించారు. ఈ ఏడాది వానాకాలంలో వరి సాగు 68 లక్షల ఎకరాలకు చేరుకోవడం ఆల్ టైమ్ రికార్డ్ సాధించి దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. మారిన వ్యవసాయ పరిస్థితులను గమనిస్తే 2001లో ఎకరా భూమి రూ.15 వేల నుండి రూ.30 వేలు ఉండేదని, తెలంగాణ ఆవిర్భావ సమయంలో రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలు ఉండేదని,. గత ఎనిమిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యత మూలంగా రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఎకరా ధర రూ.20 లక్షలకు తక్కువ లేదన్నారు. పర్యావరణం, వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయరంగాన్ని సుస్థిరం చేయాల్సిన అవసరం నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సాంకేతికను ఉపయోగించుకునేందుకు ఈ సదస్సు తోడ్పడుతున్నదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ వాతావరణ పరిస్థితులతో పాటురోడ్డు, వాయు మార్గాలు సుస్థిర వ్యవసాయానికి సానుకూలంగా ఉన్నాయని, పంట సాగు నుండి కోత వరకు కోత నుండి మార్కెటింగ్ వరకు పరిష్కారాలు చూయించామని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ 'స్మార్ట్ అగ్రి సమ్మిట్'లో సచిన్ శర్మ, రామ్ కౌండిన్య (డీజీ ఫెడరేషన్ ఆల్ ఇండియా సీడ్ ఇండస్ట్రీ) పి.చంద్రశేఖర (డీజీ, మేనేజ్) సుశీల చింతల (సీజీఎం, నాబార్డ్), టి.నారాయణ రెడ్డి (అప్మా ప్రెసిడెంట్), జయంత చక్రవర్తి (బీసీసీ) తదితరులు పాల్గొన్నారు.



UNI
BREVITY ACCURACY SPEED
United News of India
India's Multi Lingual News Agency

| | |
|---|---|
| Publication: UNI | Date: 12.10.2022 |
| Edition: Hyderabad | Link: http://www.uniindia.com/land-under-cultivation-up-68-pc-to-2-03-cr-acres-in-telangana-agriculture-minister/south/news/2876286.html |

# Land under cultivation up 68 pc to 2.03 cr acres in Telangana: Agriculture Minister

Hyderabad, Dec 9 (UNI) The land under cultivation in Telangana state increased 68 per cent to 2.03 crore acres against 1.21 crore acre in 2014 due to various initiatives taken by the government, Agriculture Minister Singireddy NiranjanReddy said here on Friday.

The Government has taken strong policies and implemented them with high priority. While framing our policy, we focused on some very crucial areas, Niranjan said while addressing a mega SmartAgri Summit organized by the oldest Chamber of Commerce of India, The Bengal Chamber (BCC&I) here.

The Minister said, “supply of water was the biggest challenge for our farmers. To address the issue, our visionary Chief Minister K.Chandrashekar Rao took up Kaleshwaram Project, currently the world’s largest multi-stage lift irrigation project.

# THE HINDU

| Publication: The Hindu | Date: 12.10.2022 |
|---|---|
| Edition: Hyderabad | Page: https://www.thehindu.com/news/cities/Hyderabad/tech-innovation-can-help-boost-sustainability-agriculture-minister/article66244417.ece |

## Tech, innovation can help boost sustainability, says Agriculture Minister

**Telangana being positioned to lead digital revolution in India's agri-sector, says Niranjan Reddy at Bengal Chamber**

December 10, 2022 04:17 am | Updated 04:17 am IST - HYDERABAD

THE HINDU BUREAU

COMMENTS SHARE READ LATER




Agriculture Minister S. Niranjan Reddy addressing a SmartAgri Summit organised by the Bengal Chamber in Hyderabad on Friday.

Agriculture Minister S. Niranjan Reddy on Friday sought to underscore the role technology and innovation can play in achieving sustainability in the farm sector.

THE HANS INDIA

| Publication: The Hans India | Date: 12.10.2022 |
|---|---|
| Edition: Hyderabad | Page: |


# Centre not extending cooperation: S Niranjan Reddy

The Hans India
Hans News Service | 10 Dec 2022 1:53 AM IST




Telangana State Agriculture Minister S Niranjan Reddy

HIGHLIGHTS

Addresses Smart Agri Summit-2022 organised by Bengal Chamber of Commerce

**Hyderabad:** State Agriculture Minister S Niranjan Reddy has described as unfortunate the Centre not extending its cooperation despite Telangana contributing to the national wealth by giving top priority to the agriculture sector.

Addressing the Smart Agri Summit-2022 organised under the aegis of the Bengal Chamber of Commerce here on Friday, he said despite the non-cooperation of the Centre the State government will continue to encourage the sector.

| Publication: : DD NEWS Telangana | Date: 12.09.2022 |
|---|---|
| Edition: Hyderabad | Page: https://youtu.be/WwuVJWpdF6s |



| | |
|---|---|
| Publication: ETV | Date: 12.10.2022 |
| Edition: Hyderabad | Page: https://youtu.be/O94V68WF2A4 |




#etvnews #newsoftheday #etvtelangana

Niranjan Reddy Attended Smart Agri Conference Organized by Chamber of Commerce & Industry| Hyderabad